547) నారాయణి

ప॥ ఎంతైనా నెఱగవు యెమ్మెలు చూపేవు నీవు। అంతటా నీకె యాకె అప్పణియ్యవలెనా॥

చ॥ తప్పక చూచీ నీతో తలవంపే చాలదా। వుప్పటించి నిన్ను వేరె వొరయగవలెనా।
పిప్పిగట్టి బెదవుల చేర తిట్టవలెనా। కప్పురపు గంది నిన్ను గసరగ వలెనా॥

చ॥ వూరకుంటే జాలదా వువిద నీతో నిప్పుడు। గోరపెట్టి సారె సారె గోపగించవలెనా।
నీరాక దెలిసియు నిద్దరించె జాలదా। బీరమాడి నిన్ను రతి బెండుసేయవలెనా॥

చ॥ చేతమొక్కె జాలదా చేకొని నిన్నిక వేరే। రాతిరి బగలు గడురాపుసేయవలెనా।
నీతితో శ్రీవేంకటేశ నిన్ను గూడె జాలదా। యీతరుణి నేడే నీయింటికి రావలెనా॥